RNI.No.APTEL/2016/70467
జనం కోసమే జర్నలిజం
ప్రజాకాంక్ష
PRAJAKANKSHA
సమగ్ర వార్తా దినపత్రిక

మనదేశంలో పేదవాళ్ళ శ్రమను దోచుకుంటూ వాళ్ళ వేడి నెత్తురు జుర్రుకుంటున్న ధనస్వాములు మత సంబంధమైన నీతి శాస్త్రాల నీడలో రక్షింపబడడం ఘోరమైన విషయం...

- బి.ఆర్.అంబేద్కర్

ప్రపంచంలోని ఇతర దేశాలకు భారతదేశానికి చాలా తేడా ఉంది. పది మంది చేసే పద్ధతికి భిన్నంగా ఒక్కడు ఏదైనా చేస్తే ఇతర దేశాల్లో అతన్ని పిచ్చివాడిలా జమకడతారు. కానీ మన దేశంలో మాత్రం యోగిపుంగవుడు అవుతాడు..

- బి.ఆర్.అంబేద్కర్

# దేవుడు ఎన్నుకున్న ప్రజలు

తమ దేశ సౌభాగ్యానికి, సమాజ శ్రేయస్సుకు పూర్ణహృదయంతో పనిచేసే ప్రజలుగల దేశాలలో ఇశ్రాయేలు దేశం మంచి గుర్తింపు పొందింది. ఇశ్రాయేలీయులు తమ మనుగడకొరకు చేసిన సాంకేతిక విజ్ఞాన శాస్త్రఫలితాలతో దేశాన్ని సుభిక్షంచేస్తున్నారు. వాటిని ప్రపంచానికి కూడా ఆదర్శప్రాయం చేస్తున్నారు. సృష్టికర్తయైన దేవుడు ప్రత్యక్షంగా తమ మధ్య జరిగించిన, భూత వర్తమాన భవిష్యత్ సంఘటనలకు సంబంధించిన విషయాలనే, తమ జాతీయగీతంగా, ఇశ్రాయేలు దేశం రూపొందించుకున్నది. ఇలాటి విషయాలతో ఎంతో చారిత్రక నేపద్యంగల ఇశ్రాయేలుదేశ ప్రజల సామాజిక, ఆధ్యాత్మిక చరిత్రను పరిశీలిస్తే, అంతుచిక్కని విషయాలు బహిర్గతమవుతాయి. వాటిలో గూఢమైన కొన్ని విషయాలను ఇశ్రాయేలీ 70 వ సంవత్సర సెలబ్రేషన్ సందర్భంగా తప్పక గుర్తుచేసుకోవాలి.

క్రీ.శకం 70 వ సంవత్సరంలో జరిగిన యుద్ధంలో ఇశ్రాయేలీయులు తమ దేశాన్ని కోల్పోయారు, తదుపరి, 1817 సంవత్సరాలకు అనగా, ది.శుక్రవారం 14.05.1948 న భూమికి నట్టనడుమన ఇశ్రాయేలుదేశం పునరావిర్భవించింది. గతంలో తమ పితరుల వాగ్దాన దేశమైన పాలుతేనెలు ప్రవహించు ఇశ్రాయేలు దేశాన్ని తమ పూర్వీకులు, తమదేవునికి విరుద్ధంగా ప్రవర్తించుట వలననే కోల్పోయారని గ్రహించిన ఇశ్రాయేలీయులు, తమ దేవుని అనుగ్రహం కొరకు ప్రార్థించారు. ఫలితంగా, వారి పితరుల దేవుని వాగ్ధానాల నెరవేర్పులో బాగంగా ఇశ్రాయేలు దేశం ఆవిర్భవించింది. అప్పటినుండి తమ దేవుని కృపతో మహోన్నత విజయాలు సాధించి 70 సంవత్సరంలోనికి ప్రవేశించింది.

1948 వ సంవత్సరంలో ఇశ్రాయేలు దేశం ఆవిర్భవించిన మరుసటి రోజే, తన చుట్టూఉన్న బలమైన శత్రురాజ్యాలు అనూహ్యంగా యుద్ధం ప్రారంభించాయి. దాదాపు సంవత్సరం పాటు జరిగిన ఈ యుద్ధంలో ఇశ్రాయేలుదేశం విజయం సాధించింది. మరలా 1967 లో జరిగిన 6 రోజుల యోంకిప్పూర్ యుద్ధంలో, ఇశ్రాయేలీయులను యుద్ధభూమిలో సంరక్షిస్తున్న దేవదూతలను చూచి, శత్రుసైన్యాలు విభ్రాంతికి లోనైయ్యాయి. అత్యంత వేగంగా వేలాదిమంది అరబ్ ఏలియన్స్ సైనికులు కమెండొలు, తమ యుద్ధటాంకులతో సహా ఇశ్రాయేలీయులకు పట్టుబడ్డారు. శత్రువుల విస్తారమైన భూబాగాలను ఇశ్రాయేలీయులు హస్తగతం చేసుకున్నారు. అప్పటివరకు మొరాకో సైనిక పటాలం ఉన్న యెరూషలేము టెంపుల్ మౌంట్‌లోని తమ పురాతన ప్రార్ధన స్థలాన్ని శుద్ధిచేసి ఏడ్పులగోడ (ఔఘఅశ్రీఱఅస్త్ర ఔఘశ్రీశ్రీ)గా మార్చారు. అప్పటినుండి, ప్రపంచ ప్రముఖులలో వాటికన్ పోప్, దలైలామా, అమెరికా అధ్యక్షులు మొదలైనవారు ఈ స్థలాన్ని దర్శించి, తమ విన్నపాలను ఆ గోడ సందులలో ఉంచి దేవునికి ప్రార్ధనచేశారు. ఇక్కడే, అమెరికా అధ్యక్షులు డోనాల్డు ట్రంప్ యెరూషలేమును ఇశ్రాయేలీయుల శాశ్వత రాజధానిగా ప్రకటించే స్ఫూర్తిని పొందాడు. ఈ సంఘటనల ద్వారా నేటికాలంలో కూడా ఇశ్రాయేలీయులను, వారిపితరుల దేవుడు కాపాడుచున్నాడని ప్రపంచ ప్రజలు తెలుసుకునే అవకాశం కలిగింది.

ఇశ్రాయేలీయులు, తమకు మాత్రమే ప్రత్యేకింపబడిన దేవోక్తులను, లేఖన గ్రంధాలను అన్యజనులకు పరిచయం చేయరు. కాని వీరి గ్రంధాలలో కొన్నిటిని క్రైస్తవులు, బైబిలు గ్రంధంగా తయారుచేసి, తమకిష్టంవచ్చినట్లు, సువార్త ప్రచారాలకు వినియోగిస్తున్నారు. అయినా ఎన్నడూ వారిని ఇశ్రాయేలీయులు పట్టించుకోలేదు. ఎందుకంటే, ద్వితీయోపదేశకాండము 28 అద్యాయం ప్రకారం, అద్వితీయ దేవుని ఆజ్ఞలను, వాక్యాలను అయోగ్యంగా వినియోగిస్తే, వాటివలన కలిగే కీడు ఎలాంటిదో ఇశ్రాయేలీయులకు బాగా తెలుసు.

ప్రభావపూరితమైన యూదుల చరిత్రను తమకనుకూలంగా మార్చుకొన్న ప్రోటెస్టంట్ క్రైస్తవులు, మానవ విలువలు, నిజాయితి, పశ్చాత్తాపం, దేవునికి కృతజ్ఞతలు తెలియజేసే మనోవికాసాన్ని ప్రపంచ ప్రజలకు అలవాటుచేశారు. ఖరానెషరీష్ గ్రంథంలోని సురాయే ఖబరా 4-5 సురాల ప్రకారం, యెహూదీ యూదు-ఇశ్రాయేల్ ప్రవక్తలకు ఇవ్వబడిన గ్రంథములైన తౌరత్ (తోరా) మరియు ఇంజిల్‌లను విశ్వసించాలని, తిరస్కరించకూడదని ముహమద్ ప్రవక్త తెలియజేశాడు. అలాగే, 94 సురాలో, మరణానంతరం తమకు మోక్షప్రాప్తి ఉందని యూదులు అతిశయిస్తారని వ్రాయబడింది. అందుచేత, ఇశ్రాయేలీయులు దైవప్రణాళికలో బాగంగా, ఎలాంటి విశిష్ట నియమాలతో కూడిన, దేహాత్మలను కలిగి ఉన్నరో ప్రపంచానికి తెలిసింది. అందువలననే, ఆదికాండము 26,30 ఇశ్రాయేలు నిన్ను శపించువారు శపింపబడుదురు. నిన్ను దీవించువారు దీవింపబడుదురని దేవుడు మరణ శాసనంచేశాడు. దీని ప్రభావం ప్రతి జాతి ప్రజలను, భూమిని అనుదినము వణికిస్తూనే ఉంది. కాని దీనిని ఎవరూ గ్రహించలేకపోతున్నారు.

దాసుల గృహమైన ఈజిప్టునుండి కానానుకు యాత్రచేసే ఇశ్రాయేలీయులకు, వారి పితరుల దేవుడు, మోషే ప్రవక్త ద్వారా తెలియజేసిన ఆదికాండము 6,7,8 అధ్యాయాల ప్రకారం, మానవులకు ఆది పితరులు ఆదాము హవ్వలు. వీరి సంతానంలోని నెఫీలులు మొదలైనవారు, ఆనాటి ప్రకృతిని నాశనంచేసి దేవుని కోపానికిగురై, మహా జలప్రళయం ద్వారా నశించిపోయారు. ఆ జలప్రళయం నుండి ఓడద్వారా నోవాహూ ఆయన ముగ్గురు కుమారులైన షేము, హాము మరియు యాపేత్ లు వారి భార్యలు రక్షింపబడ్డారు. వీరి సంతానాన్నే శాస్త్రవేత్తలు ఆస్ట్రలాయిడ్, నిగ్రాయిడ్ మరియు మంగోలాయిడ్ జాతులని గుర్తించారు. నేటికీ ఆఫ్రికన్ దేశాలవారు తాము హాము సంతానమని చెప్పుకుంటారు. యూరప్ దేశాలవారు మరియు అబ్రహాము సంతానం షేము సంతతిగా గుర్తింపు కలిగిఉన్నారు. అలాగే, గ్రీకు మొదలైన దేశాలవారు యూపేత్ సంతానంగా ఉన్నారు. అందుచేత ఆదాము నుండి 9 వ తరమువాడైన నోవాహూ సంతానమే నేటికీ భూమి అంతటా విస్తరిస్తుందని చెప్పే అవకాశం కలిగింది.

క్రీ.పూర్వం 600 ల సంవత్సరాల కాలంలో, దానియేలు 2,25-49 ప్రకారం, దేవుని ప్రణాళికలో బాగంగా, ఇరాక్ దేశంలో బాబిలోన్ రాజప్రసాదంలో కల్దీయుడైన నెబుకద్నెజర్ చక్రవర్తి, తన కలలో బ్రహ్మాండమైన ప్రతిమను, నిగూఢమైన విషయాలను చూశాడు. తన కలను, దాని మర్మాన్ని తెలియజేయలేని జ్యోతిష్కులు, శకునగాండ్రను హతం చేయుటకు ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞ తెలుసుకున్న దానియేలు ప్రవక్త ఈ మర్మాన్ని నెబుకద్నెజర్‌కు తెలియజేశాడు. ఆ ప్రతిమయొక్క నాలుగు బాగములలో, మొదటిది శిరస్సు మేలిమి బంగారుది, అది బాబిలోన్ రాజ్యం. రెండవది రొమ్ము-భుజములు వెండివి, ఇది మాదియ-పారశీక రాజ్యం. మూడవది ఉదరము-తొడలు ఇత్తడివి, ఇది గ్రీకు రాజ్యం. నాల్గవబాగం, మోకాళ్ళు ఇనుపవి దాని పాదములలో ఒకబాగం ఇనుపది, మరో బాగం మట్టిదియునై యున్నది, ఇది రోమ్ రాజ్యం. ఈ నాలుగు రాజ్యాలు ఒకదాని వెంట ఒకటి ఉనికిలోకివచ్చి దేవుని ప్రణాళికను నెరవేర్చాయి. మరలా వాటి స్థానంలో మొదటిదైన బాబిలోన్ తిరిగి నిర్మింపబడదని శపింపబడింది, కనుక అది ఉనికిలోకి రాలేదు. రెండవదైన మాదియ-పారశీక రాజ్య ప్రభావంతో బ్రిటీష్ దేశం ప్రపంచంపై తమ ప్రభావాన్ని చూపింది. ప్రస్తుతం, మూడవదైన గ్రీకు రాజ్య ప్రభావాన్ని అమెరికాదేశం ప్రదర్శిస్తుంది. ఈ కాలంలోనే ఇరాక్‌దేశ మాజీ అధ్యక్షుడు దివంగత సద్దాం హోసేన్, తనను తాను నెబుకద్నెజర్ 2 గా హెచ్చించుకొని, ఇటుకలపై దానిని వ్రాయించాడు. యెషయా 13,19-21 ప్రకారం, అది తిరిగి నిర్మింపబడదని, అరబియులలో ఎవడునూ అక్కడ తన గుడారము వేయడని శపింపబడి, నాశనం చేయబడిన బాబిలోన్ రాజప్రసాదాన్ని, తన 21 అధ్యక్ష భవనంగా నిర్మించుటకు పని ప్రారంబించాడు. దానియేలు 8,1-7,21 అందుచేత, 1990-2003 వ సంవత్సరాల మధ్య కాలంలో అనంతన్యాయం (×అటఱఅత్వ జీబర్‌ఱఎవ) పేరిట అమెరికా దేశం జరిపిన గల్ఫ్‌యుద్ధం ద్వారా, తాను, తన కుటుంబం, తన దేశం వేగంగా పతనమైపోవుటకు కారణమయ్యాడు. చివరిగా తిక్రిత్ ప్రాంతంలోని గుహాలో సద్దాంహోసేన్ పట్టుబడ్డాడు. ఆ సమయంలో సద్దాంహోసేన్ వేషం, శపింపబడిన చిత్రమైన జంతువుగా మారిన నెబుకద్నెజర్‌ను గుర్తుచేసింది. అందువలన సద్దాంహోసేన్ దేవుని ప్రణాళికను బాబిలోన్ శాపప్రభావాన్ని గుర్తుచేసిన చారిత్రక పురుషుడుగా ఎంచబడ్డాడు. అలాగే బాబిలోన్‌ను నాశనంచేసిన మాదియ పారశీక దేశరాజైన జొరెక్సిస్‌పాత్రను, మాజీ అమెరికా అధ్యక్షులు జార్జిబుష్, జార్జివాకర్ బుష్‌లు నిర్వర్తించి చరిత్ర సృష్టించారు. ఈ విధంగా జరగాలని దానియేలుతో మిఖాయేల్ దూత తెలియజేసిన ప్రకారమే, నేటికి ఇరాక్ అణగద్రొక్కబడుతూనే ఉంది. తద్వారా బాబిలోన్‌కు ఇవ్వబడిన శాపం ఎంత ప్రభావం గలదో ప్రపంచానికి అర్ధమయింది. అలాగే నాలుగవదైన రోమ్‌రాజ్యం అతి త్వరలో ప్రపంచంపై ఆధిపత్యంలోకి రాబోతుంది.

బాబిలోన్ నాశనమైన తరువాత ఆదేశ పూజారులలో కొందరు, హెూదు (గొప్పదేశం, ఝఽ) అనబడిన భారతదేశం చేరారు. వీరు ఆ బాబిలోన్ ప్రతిమను బ్రహ్మా దేవత ప్రతిమగా రూపొందించారు. ఆ రూపాన్ని దాని భావాన్ని ఆధారం చేసుకొని, అతి కొద్దిమందిగా ఉన్న ఆనాటి భారతదేశ ప్రజలను నాలుగువర్ణాలు, నాలుగు జాతులుగా వర్ణించారు. ఆ విగ్రహ ముఖం నుండి బ్రాహ్మణులు, బాహువుల నుండి క్షత్రియులు, ఊరువుల నుండి వైశ్యులు, పాదముల నుండి శూద్రులను ఉద్భవింపచేశారు. అలాగే వీరు తెలుపు, ఎరుపు, గోదుమ, నలుపు వర్ణాలు గలవారిగా రచనాత్మక ముద్రవేశారు. అంతేకాక, ఈ నాలుగు జాతుల నుండి సరికొత్త మిశ్రమ జాతులను, వర్ణాలను సృష్టించి, ఎన్నడూ విడిపించుకోలేని భావాందకార చట్రంలో బందించివేశారు. అందువలన, దాదాపు రెండువేల సంవత్సరాలుగా దేశ ప్రజలు ఆత్మ వంచనతో కూడిన చాతుర్వర్ణ భావాలతో పెనవేసుకొని అసహజంగా జీవిస్తున్నారు. ఈ వంచనకు మూలాన్ని గుర్తించి, దానిని హేయమైనదిగా పరిగణించాలి, లేకుంటే యెషయా 13,19-21 ప్రకారం, బాబిలోన్ దేశానికి దేవుడు విధించిన శాపం, పరోక్షంగా భారతీయులను నరకపాత్రులుగా చేస్తూనే ఉంటుంది. ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన లేఖనాలు దేవోక్తులను, అనాటి ఘనులైన నెబుకద్నెజర్, ఆర్యఆఖ్మనీడు వంశీకులైన జొరెక్సిస్-దర్యావేషులు, మహా అలెగ్జాండర్, కాన్‌స్టాంటైన చక్రవర్తి మొదలైన వారివలన విశ్వవ్యాప్తం చేయబడ్డాయి. అందువలన ప్రతిదేశ వ్యవహార చరిత్రలో ఇశ్రాయేలీయుల సామాజిక-ఆద్యాత్మిక చరిత్ర ఏదో ఒకరూపంలో కనపడుతూనే ఉంటుంది. నేటి కాలంలో యూదు లేఖనాలతో కూడిన బైబిలు గ్రంధాలను, అందులోని మానవ విలువలను విశ్వవ్యాప్తం చేయటంలో, గత బాబిలోన్, మాదీయ పారశీక, గ్రీకు రాజులు విశ్వవ్యాప్తంచేశారు. ఈ క్రమంలోనే బ్రిటీషువారు తమ ఆధీనంలో ఉన్న ఇశ్రాయేలు భూబాగంలో, 1948 వ సంవత్సరంలో ఇశ్రాయేలు దేశాన్ని ఏర్పాటుచేశారు. రోమా సైన్యాధిపతి టైటస్ చేసిన యుద్ధంలో మహోన్నతమైన యెరూషలేము మందిరం ద్వంసమై అగ్నిచేత పరిశుద్ధ పరచబడింది. మరలా, ఈ కాలంలో రోమా ప్రభుత్వ సహకారంతో మూడవ సారి యెరూషలేము పరిశుద్ధ మందిరం, గత పురాతన పునాదులపై త్వరలో నిర్మింపబడుటకు సిద్ధం చేయబడుతుంది. ఈ విధమైన దైవ ప్రణాళికను అర్ధంచేసుకోలేని వారు, బైబిలు ప్రచార వ్యవహారాలను మత మార్పిడుల కోసమేనని



భావిస్తున్నారు. అలాగే, మరణకరమైన దేవుని లేఖనాలను వక్రీకరించి, అతిక్రమించిచేసే పనులు, మానవ సమాజానికి నెమ్మది లేకుండా చేస్తున్నాయి.

డా.చార్లెస్ డార్విన్ తన (ంష్త్రవ ూతీఱస్త్రఱఅ శీట ూజూవషఱవం) పరిణామ సిద్ధాంతం ప్రకారం, మానవుడు కోతినుండి పరిణామం చెందాడని తెలియజేశాడు. కాని, ఆదికాండము,1, 24-31 ప్రకారం, యూదుల మోషే (ంశీతీఖష్త్ర, తోరా, తౌరాత్) ధర్మశాస్త్రం ప్రకారం, దేవుడు 6 వ దినాన సకల జీవరాశులను భూమి, సముద్రము నుండి సృష్టించాడు. వీటిలో కోతులుకూడా ఉన్నాయి. వీటి తరువాతే దేవుడు భూమిపై తన పోలికచొప్పున మానవులకు ఆదిపితరుడైన ఆదామును నిర్మించాడు. అందువలన, భూగోళంపైనున్న సకల జీవులను ఏలుబడిచేసే మానవులు ప్రత్యేకమైన సృష్టిగా ఏదెను తోటలో మనుగడ సాగించటం ప్రారంబించారు.

వివిధ కారణాలచేత తమ పితరుల దేవుని కోపానికి గురైన ఇశ్రాయేలీయులు, తామెరుగని భాషలు మాట్లాడే ప్రజలవద్దకు వచ్చి చేరారు. కాలక్రమంలో యూదు-ఇశ్రాయేలీయులు చరిత్ర, వారి పితరుల దేవుని ప్రభావం అనేక ప్రాంతాలవారికి అర్ధమయింది.

ఈ వాస్తవాన్ని, డార్విన్ పరిశోధన వలన ప్రతిఒక్కరూ అర్ధంచేసుకొనే అవకాశం పరోక్షంగా లభించింది. దీనికి విరుద్ధంగా నేడు గ్రహంతరవాసులు భూమిపై మానవులను, వారిలోని భీకరాకారులను సృజించారనే క్రొత్త సిద్ధాంతం బయలు దేరింది. దీనిద్వారా కూడా మోషే దర్మశాస్త్రంలోని విషయాలు వాస్తవాలని గ్రహించే వివేచన ప్రజలకు లభిస్తుంది. కాలక్రమంలో, మత్తయి15,24 మత్తయి 10.5-8, లూకా11,50-52 ప్రకారం, ఆయా ప్రాంతాలకు చెదిరిపోయి తామెవరిమో తెలియని స్థితిలో ఉన్న ఇశ్రాయేలీయులను సమకూర్చి, తమ వాగ్ధాన దేశానికి తోడుకొని రావటానికే యేసు (యషూవా) ఇశ్రాయేలు దేశంలో పుట్టించబడ్డాడు. తదుపరి, తన పితరుల దేవుని చిత్తప్రకారం సిలువపై మరణించి, తిరిగి లేపబడి, దేవుని సన్నిధికి తీసుకొని పోబడ్డాడు. ఈవిధంగా యేసు జనన, మరణ పునరుద్ధానాల లక్ష్యం, 1948 వ సంవత్సరం నుండి భూమిపై స్పష్టంగా అమలులోకి వచ్చింది.

అందువలన, ఇశ్రాయేలీ ప్రభుత్వం ప్రతి దేశంలోని ప్రజల ఇంటి పేర్లను, వ్యవహారిక చరిత్రలను పరిశీలించింది. అలాగే నశించిన ఇశ్రాయేలీయుల కొరకు, శాస్త్రవేత్తలు డి యన్ ఏ టెస్టులను తయారుచేశారు. వాటిద్వారా ఇశ్రాయేలీయులను గుర్తించి అలియా, నెఫిష్ బి నెఫిష్ అనే పధకాల ద్వారా తమపితరుల దేశానికి తీసుకొని పోతున్నారు. త్వరలో ఇశ్రాయేలు దేశంలో మూడవసారి యెరూషలేము మందిరం నిర్మింపబడిన తరువాత, యిర్మియా, 16,14-15 ప్రకారం, ఇశ్రాయేలీయులు తమ దేవుని సన్నిధిలో నిలిచి, ఐగుప్తునుండి వచ్చినట్లుగాక, అన్యదేశాలనుండి, నీకృపవలననే విడిపింపబడ్డామని దేవుని ఘనపరచి చేసే ప్రమాణం భూమిమీద ఎంతో శక్తివంతమైనదిగా ఉండబోతోంది. ఇలాంటి ఏర్పాట్లులేక పోవటం వలన, అనేక దేశాలలోని శరణార్ధులు (అస్లుం) తమ దేశాలకు చేరలేక పోతున్నారు.

ఇశ్రాయేలీయుల దేవుని ఆజ్ఞలలో 7వ దినాన్ని, సంఖ్యను ఆధారంచేసుకొని వచ్చే పండుగలకు ప్రత్యేకత ఉంది. ప్రతి 7వ దినము దేవుని సన్నిధిని చేరే ఇశ్రాయేలీయులను పరిశుద్ధపరిచే (యోమ్ షబ్బాత్) దినము. ఈ దినమున ప్రతిపనికి విశ్రాంతి ఇవ్వబడుతుంది. 7 వ నెలలో వచ్చే పర్ణశాలల పండుగ ప్రాముఖ్యమైనది. అలాగే, లేవియకాండము 25,1-19 ప్రతి 7 వ సంవత్సరం భూమి అంతటికి మహా విశ్రాంతి సంవత్సరం. ఈ సునాధ సంవత్సర పండుగ దినాలలో పేదలు తీసుకున్న అప్పులు, కుదువబెట్టిన గృహాలు, భూములు, ఆస్తులు, వస్తువులు, బానిసలు ఉచితంగా విడిపింపబడుతారు. తద్వారా ఇశ్రాయేలీయుల దేశం పరిశుద్ధ పరచబడుతుంది. ఈ విషయాలను అర్ధం చేసుకున్న స్వర్గీయ, డా॥వైయస్ రాజశేకర్ రెడ్డి ఆంద్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, ఏడు సంవత్సరాలుగా బ్యాంకులలో ఉన్న పేద ప్రజల రుణాలను, వాటిపై ఉన్న వడ్డీలను రద్దుచేసి దేవుని కృపపొందేడు. ఈ అమోఘమైన దేవుని చట్టాన్ని గత 2800 ల సంవత్సరాలుగా ఎవరూ అమలు చేయలేకపోయారు. అలాగే 7×7 సంవత్సరం అనగా 49-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే మహావిశ్రాంతి లేక జూబిలీ సంవత్సరం కూడా 7 వ సంవత్సర పండుగవలే ఆచరిస్తారు. దీని తరువాత 70 వ సంవత్సరంలో జూబిలి పండుగ వస్తుంది. దీని ప్రకారం, ఈ సంవత్సరం జూబిలీ పండుగ ఇశ్రాయేలీయులచేత దీవెనకరంగా ఆచరింపబడుతుంది. అందుచేత, తానే అద్వితీయ దేవుడనని ప్రత్యక్షపరచు కొనుటకు భూజనులలో దేవునిచేత ఎన్నుకోబడిన ప్రజల భాగ్యం ఎంతో గొప్పదిగా కీర్తించబడుతుంది.



వ్యాసకర్త.
బండారు దేవరాజు,
గుంటూరు.
సెల్ నెంబర్. 9949145133.